ఇదండీ... జగనన్న కాలనీ దుస్థితి

- చెరువును తలపిస్తున్న బీడీ కాలనీ లే అవుట్
- మరోవైపు క్వారీల్లో బ్లాస్టింగ్ మోత

విశాలాంధ్ర-తొట్టంబేడు: జగన్ సర్కారు చెప్పే మాటలకు... చేతలకు పొంతన ఉండటం లేదు. పేదలకు సొంతింటి కల నెరవేర్చడానికి రూ.లక్షల విలువ చేసే ప్లాట్లు కేటాయించామని ప్రభుత్వం చెబుతోంది. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే అవన్నీ వట్టి మాటలేనని స్పష్టమవుతుంది. ఊళ్లకు దూరంగా కొండల్లో, గుట్టల్లో జగనన్న కాలనీల కోసం లే అవుట్లు వేయడంతో ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావు. ఈ సమస్య అధికార యంత్రాంగానికి తెలిసినా... ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని లబ్ధిదారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇంటి నిర్మాణం చేపట్టక పోతే పట్టాలు రద్దు చేస్తామని హెచ్చరిస్తుండటంతో పేదల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. తొట్టంబేడు మండలంలో 27 పంచాయతీల్లో పేదలకు మొదటి విడతలో 15లే అవుట్లలో 978మందికి ఇళ్లు మంజూరు చేశారు. ఇందులో అత్యధికంగా 12 పంచాయతీలకు సంబంధించి తొట్టంబేడు పంచాయతీ పరిధిలో గల బీడీ కాలనీ వద్ద లే అవుట్ వేసి 435మందికి ఇళ్లు మంజూరు చేశారు. తొట్టంబేడు మండలంలో ఇదే అది పెద్ద లే అవుట్. రెండేళ్ల కిందట లే అవుట్ వేస్తే ఇప్పటి వరకు ఇక్కడ పూర్తి చేసిన ఇళ్లు కేవలం 25మాత్రమే. దీనిని బట్టి బీడీ కాలనీ వద్ద గల జగనన్న కాలనీ దుస్థితి మనం అర్థం చేసుకోవచ్చు. గృహ నిర్మాణశాఖ అధికారిక గణాంకాల ప్రకారం బీడీ కాలనీ వద్ద జగనన్న లే అవుట్ లో 33ఇళ్ల నిర్మాణం ఇంకా ప్రారంభించ లేదు. పునాదుల వరకు 172, బేస్ లెవెల్ లో 140, స్లాబ్ స్థాయిలో 65 ఉన్నాయి. అధికారులు నిత్యం ఒత్తిడి చేస్తుంటే ఈ మేరకైనా ప్రగతి కనిపిస్తోంది. లేదంటే ఇక్కడ అడుగు పెట్టే నాథుడే కనిపించడు.

ఇళ్ల నిర్మాణానికి అన్నీ అడ్డంకులే: తొట్టంబేడు మండలం బీడీకాలనీ వద్ద గల జగనన్న లే అవుట్ లో ఇళ్ల నిర్మాణం వేగవంతం కాకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇది లోతట్టు ప్రాంతం. చిన్నపాటి వర్షం వచ్చినా ఈ ప్రాంతం చెరువును తలపిస్తుంది. వర్షాకాలం వస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ఇక్కడ పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయి. మొదటి విడత ఇచ్చిన ఇళ్లకు మాత్రం చదును చేశారు. ఇక్కడ రెండవ విడత కేటాయించిన స్థలాలు మాత్రం చదును చేయలేదు. ఇక ఈ లే అవుట్ పక్కనే క్వారీలు ఉన్నాయి. ఈ క్వారీల్లో ఏర్పాటు చేసే బ్లాస్టింగ్ తో ఈ ప్రాంతం కంపించి పోతూ ఉంటుంది. ఈ బాంబుల మోతతో భూమి కంపించి బీడీ కాలనీలో చాలా ఇళ్లు దెబ్బతిన్నాయి. మొదట్లో ఇక్కడ సుమారు 150 కుటుంబాలు నివాసం ఉండేవారు. క్వారీల్లో బాంబుల మోత కారణంగా గోడలు నెర్రెలు చాచడం, టీవీలు పగిలి పోవడం, ఇళ్లపై క్వారీ నుంచి పడటం వంటి వాటికి భయపడి వంద కుటుంబాలకు పైగా ఈ కాలనీని ఖాళీ చేశారు. ప్రస్తుతం ఈ కాలనీలో 50 కుటుంబాల లోపే నివాసం ఉంటున్నారు. ఉన్నవారు కూడా భయం గుప్పిట్లో కాలం గడుపుతున్నారు. క్వారీల కారణంగా ఈ పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా మలేరియా జ్వరాలు వ్యాప్తి చెందుతుంటాయి. ఈ కాలనీ పక్కనే జగనన్న లే అవుట్ వేయడంతో ప్రస్తుతం ఇళ్లు నిర్మిస్తున్న వారి పరిస్థితి కూడా ఇలాగే తయారైంది. ఇక్కడ నివాసం ఉండాలంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఉంటాయని అధికారులకు తెలిసినా లే అవుట్ ను క్వారీల సమీపంలోనే ఏర్పాటు చేయడం విమర్శలకు తావిస్తోంది. ఇక్కడ ఇళ్ల నిర్మాణం వేగవంతం కావాలన్నా... నివాసానికి అనుకూల వాతావరణం ఏర్పాటు చేయాలన్నా క్వారీలకు అనుమతి రద్దు చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే లబ్ధిదారులకు వేరే చోట స్థలాలు కేటాయించాల్సి ఉంది. అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

శ్రీశ్రీ కళావేదిక యువజన కళాఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీశ్రీ కళావేదిక యువజన కళాఉత్సవ్ ప్రచార పత్రాలను ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు బుధవారం తిరుపతిలో ఆవిష్కరించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చిన ఆయన శిల్పారామం వద్ద గల గ్రాండ్ రిడ్జ్ హెూటల్ లో శ్రీశ్రీ కళావేదిక ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు ఆధ్వర్యంలో కొమ్మి నేనికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రెస్ అకాడమీ ఛైర్మన్ యువజన కళాఉత్సవ్ పోస్టర్ లనుఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ రాజ్య మహిళా సమ్మాన్ అవార్డు గ్రహీత నల్లాని రాజేశ్వరి, ప్రముఖ సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ వి. ఆర్. రాసాని, వెబ్ ఎడిటర్ శరత్ తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ, ఐ.ఎస్.ఓ. గుర్తిం పు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక సేవలు అభి నంద నీయమన్నారు. జనవరి 22 వ తేదీ హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూని వర్సిటీలో ఎన్టీఆర్ కళామందిరంలో జరగనున్న శ్రీశ్రీ కళావేదిక యువజన కళాఉత్సవ్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలి

- ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర - ఏర్పేడు : ఇళ్ళ నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తీ చేయాలని ఉరందురు లో ఏర్పేడు మండలము, శ్రీ కాళహస్తి అర్బన్, రూరల్ మండలా లకు కేటాయించిన ఇళ్ళ నిర్మాణం ప్రగతిని లే అవుట్ ల వారీగా పరిశీలించి వివిధ దశలలో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు, కాంట్రాక్టర్ లు క్యురింగ్ చేయడానికి నీటి సదుపాయం అందుబాటులో లేవని ట్యాంకర్ల ద్వార నీళ్లు తీసుకుని రావడం వలన నిర్మాణ ఖర్చు పెరిగి పోతున్నాయని తెలుపగా వెంటనే త్రాగు నీరు శాఖ సూపరిండెంట్ వారిని చరవాని ద్వార మాట్లాడి నీళ్లు అందుబాటులోకి వచ్చేలాగా చర్యలూ తీసుకోవాలని కోరడమైనది,అదేవిధముగా బోర్లను ఆపరేట్ చేసి నీటి వృదాను అరికట్టడానికి వారీ వారీ లే అవుట్ లలో ఆపరేటర్ లను వెంటనే నియమించాలని కమిషనర్ శ్రీ కాళహస్తి,ఏర్పేడు, శ్రీ కాళహస్తి ఎంపిడిఓ లను అదేశించడమైనది. విద్యుత్ శాఖ అధికారులు తో మాట్లాడుతూ అన్నీ లే అవుట్ లలో విద్యుత్ లైన్లు లాగాలని, పూర్తీ కావచ్చిన ఇండ్లకు కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించడమైనది, అనంతరము ఇసుక, సిమెంట్, స్టీల్ కొరత లేకుండా స్టాక్స్ ఉంచుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట డైరెక్టర్ శ్రీ ప్రేమ్ కుమార్, ఏ.పి.ఓ కృష్ణయ్య, ఇ.సి ముని శేఖర్ ఇతర ఉపాధి హామీ పథకం ఉద్యోగులు పాల్గొనడం జరిగినది.

జనవరి 6న పౌర్ణమిగరుడసేవరద్దు

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 6వ తేదీన జరగాల్సిన పౌర్ణమి గరుడసేవను టీటీడిరద్దుచేసింది. ప్రతినెలాపౌర్ణమిసందర్భంగా శ్రీవారికి గరుడసేవనిర్వహిస్తున్న విషయం విదితమే. శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు జరుగుతున్న కారణంగా పౌర్ణమిగరుడసేవఉండదు. ఈ విషయాన్ని భక్తులు గమనించగలరని టీటీడి తెలిపింది.

పెరిగిన వేతనాలు వెంటనే చెల్లించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పౌర సరఫరాల గోదాముల్లో పని చేసే హమాలీలకు పెరిగిన వేతనాలు వెంటనే చెల్లించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అయ్యప్ప, గౌరవ అధ్యక్షులు జనమాల గురవయ్య డిమాండు చేశారు. పౌరసరఫరాల హమాలీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం శ్రీకాళహస్తి గోదాము వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప, జనమాల గురవయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ కు రూ.3లు జీతాలు పెంచామని చెప్పిందన్నారు. అయితే ఆ హామీకి సంబంధించి ఇప్పటి వరకు ఎటువంటి ఉత్తర్వులు విడుదల చేయక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ వేతనాలు ఇవ్వాలని వార డిమాండు చేశారు. లేదంటే దశల వారీగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గోపి, సివిల్ సప్లయిస్ యూని యన్ నాయకులు గిరి, రుక్కు దయాకర్ నాయుడు, బాబురాజ్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబరు:1ని వెంటనే రద్దు చేయాలి

- వామపక్ష పార్టీల వినూత్న నిరసన



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజల ప్రాథమిక హక్కును కాలరాస్తూ జగన్ సర్కారు తీసుకు వచ్చిన జీవో నంబరు:1ని వెంటనే రద్దు చేయాలని డిమాండు చేస్తూ శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల నేత లు బుధవారం అర్ధనగ్నంగా నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా వాపక్ష నాయకులు జనమాల గురవయ్య, గంధం మణి సంయుక్తంగా మాట్లాడుతూ... జీవో నంబరు:1 జగన్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమనన్నారు. ప్రతిపక్ష పార్టీల సమావేశాలకు సభలకు సరైన బందోబస్తు కల్పించక పోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్రంలో రహదారులు, పంచాయతీ రోడ్లు, మున్సిపల్ రోడ్లు, రహదారి కూడలిలో సభలు, సమావేశాలు, ర్యాలీలు చేపట్ట కూడదంటూ ఈ చీకటి జీవో తెచ్చిందన్నారు. ఇది 1861 బ్రిటిష్ పరిపాలన కాలంలో ఉన్న చట్టాన్ని కొనసాగింపు అన్నారు. ఇలాంటి చట్టం తీసుకు వచ్చారంటే మనం ప్రజాస్వామ్య దేశం లో ఉన్నామా. నియంతృత్వంలో ఉన్నామా అనే అనుమానం వస్తోందన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును ఈ జీవో అణిచివేస్తోందన్నారు. తద్వారా ప్రజా సమస్యలపై పోరాడే... నిరసన తెలిపే ఉద్యమ కారుల హక్కుల్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇది భావ స్వేచ్ఛ ప్రకటనకు చాలా విరుద్ధమన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ జీవోను ఉపసంహరించుకోకపోతే ప్రజల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు సంక్రాంతి వెంకట య్య, యానాది సంఘం రాష్ట్ర నాయకులు చందమామల కోటయ్య, మహిళా సంఘం నాయకురాలు కుప్పమ్మ, అన్వర్ భాషా, ఉస్మాన్ భాషా, వెలివేంద్రం, గోపి, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ ను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బాలాజీ మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి, శ్రీకాళహస్తిలో ఇటువంటి మాల్ రావడం చాలా సంతోషమని, ప్రజలందరికీ నాణ్యమైన దుస్తులను సరసమైన ధరలకు ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, సిరాజ్, మున్నా రాయల్, జయశ్యామ్ రాయల్ ,గోరా, నందా, కంఠ ఉదయ్ కుమార్, మురళి యాదవ్ ,శ్రీవారి సురేష్, సెన్నీర్ కుప్పం శేఖర్ ,స్వామి రెడ్డి భరత్ రెడ్డి, మధు రెడ్డి, గణేష్, కంచి గురవయ్య, అల్ల రమేష్, శంకర్, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి సేవలు ఉన్నత విద్యారంగానికి అవసరం

పదవీ విరమణ సన్మాన సభలో ప్రముఖుల ఆకాంక్ష

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్ గా పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి సేవలు ఉన్నత విద్యారంగానికి అవసరమని పలువురు ప్రముఖులు ఆకాంక్షిం చారు. రెక్టార్‌గా పనిచేసిన ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం బుధవారం శ్రీనివాస ఆడిరియంలో జరిగింది. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హుస్సేన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ వీసి ప్రొఫె సర్ కె. రాజారెడ్డి మాట్లాడుతూ.. ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో ఎంతో కృషి చేశారని తెలిపారు. సైకాలజీ ప్రొఫెసర్ గా, సైన్స్ కాలేజీ ప్రిన్సిపల్ గా, రెక్టార్ గా యూనివర్సిటీకి ఎంతో సేవ చేశారని కొనియాడారు. సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ మాట్లాడుతూ.. మంచి ప్రతిభ, మంచి వ్యక్తిత్వం గల ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి అందరికీ ఆదర్శమని అన్నారు. శ్రీకాంత్ రెడ్డి సేవలు ఉన్నత విద్యా రంగంలో అవసరమని చెప్పారు. పద్మావతి యూనివర్సిటీ వీసి ప్రొఫెసర్ జమున మాట్లాడుతూ.. సైకాలజీ విభాగంలో తనకు ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డితో సుదీర్ఘ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఎంతో అసామాన్య ప్రతిభను ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి సొంతం చేసుకున్నారని తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి సేవలు ఉన్నత విద్యారంగానికి వినియోగించుకునేలా చూడాలని సూచించారు. విక్రమ సింహపురి యూ నివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జీఎం సుందరవల్లి మాట్లాడుతూ.. విద్యార్థులతో ఉద్యోగులతో ఎంతో గొప్ప అనుబంధాన్ని శ్రీకాంత్ రెడ్డి ఏర్పరచుకున్నారని అన్నారు. ఉన్నత విలువలు కలిగిన ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి జీవితం ఈ తరానికి ఆదర్శప్రాయమని అభిప్రాయపడ్డారు. కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సాయి గోపాల్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం ఎస్వీ యూనివర్సిటీకి విశేష సేవలు చేసిన ప్రొఫె సర్ శ్రీకాంత్ రెడ్డి భవిష్యత్తులోనూ ఆయన ప్రతిభ, అనుభవాన్ని ఉన్నత విద్యారంగానికి వినియోగించు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వీసీలు ప్రభాకర్ రావు, రత్నకుమారి, మాజీ రిజిస్ట్రార్లు ప్రతాప్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సత్యవేలురెడ్డి, యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు హనుమంతరావు, ద్వారకనాథరెడ్డి, మధు, పరమగీతం, మాధవి, నిర్వాహకులు డాక్టర్ సుందర్ , డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ సిద్దారెడ్డి, డాక్టర్ పాకనాటి హరికృష్ణ యాదవ్, నగేష్, అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు, విద్యార్థి, ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇది కక్ష సాధింపు చర్యే...

ఏపిలో ఎమర్జెన్సీపై మండిపడ్డ తెలుగు యువత సుబ్బు రాయల్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఏపిలో ఎమర్జెన్సీ విధించడంపై తెలుగు యువత మండల ప్రధానకార్యదర్శి సుబ్బు రాయల్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి చంద్రబాబునాయుడిపై కక్ష సాధింపు చర్యేనని అభి వర్ణించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రాష్ట్రం ఏమైనా నీ జాగీరా జగన్ రెడ్డి! ఏపీలో ఏమైనా ఎమర్జెన్సీ విధించావా? కుప్పంపై ఏకంగా అప్రకటిత యుద్ధమే ప్రకటించారు వైసీపీ పోలీసులు. బ్రిటీష్ చట్టానికి బూజు దులిపి అర్ధరాత్రి జీవో ఇస్తావు... తెల్లారేసరికి ఉల్లంఘిస్తావు.... చట్టం మీ ఎదుగూరి సంధింటికి ఎదురింటి చుట్టమా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షనేత చంద్రబాబు తన నియోజకవర్గంలో పర్యటించేందుకు నీ ఆంక్షలేంటి? నీ కుతంత్రాలన్నీ కుప్పంలో ప్రయోగిస్తున్నావని అన్నారు. చంద్రబాబు ప్రచారరథం స్వాధీనం చేసుకున్నారని, కార్యకర్తల్ని కొట్టిస్తున్నారని, నాయకుల్ని నిర్బంధించారని అన్నారు. ఎన్ని అరాచకాలకు పాల్పడినా నీపై ప్రజావ్యతిరేకత తగ్గదు. చంద్రబాబుకి జనాదరణ ఇంకా పెరుగుతూనే ఉంటుందని తెలిపారు. 35 ఏళ్లుగా కుప్పం నీలాంటి కుట్రదారులని ఎంతోమందిని చూసిందని, తెలుగుదేశం కోట కుప్పంలో వైసిపి కుప్పిగెంతులు చెల్లవన్నారు. పసుపుసైన్యం కదం తొక్కుతోందని, వైసిపి తల్లకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబు కుప్పం పర్యటన ఆపలేవరని అన్నారు.

గుండేలిగుంటలో ఇసుక మాఫియాను అరికట్టండి

-టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం గుండేలిగుంటలో ఇసుక మాఫియాను అరికట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం తొట్టంబేడు మండలం గుండేలిగుంటలో గాలి మురళీనాయుడు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాలి చలపతినాయుడు మాట్లాడుతూ... గుండేలిగుంట ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా పెద్ద మొత్తంలో జరుగుతోందన్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. ఇసుక అక్రమ రవాణా వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. ఇక గుండేలిగుంట పంచాయతీ పరిధిలో తెలుగుదేశం ప్రభు త్వం హయాంలో దివంగత నేతలు మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి, ధర్మకర్తల మం డలి మాజీ అధ్యక్షులు పోతు గుంట గురవయ్య నాయుడు ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశార న్నారు. పాఠశాల భవనాలు, ప్రహరీలు, అంగన్వాడీ భవనాలు, ఉపాధి హామీ పథకం కింద తారు రోడ్లు, సిమెంట్ రోడ్లు, పంచాయితీ భవన నిర్మాణం చేశారన్నారు. ఇక్కడ ఇసుక రీచ్ ను ఏర్పాటు చేసి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత బొజ్జల గోపాల కృష్ణారెడ్డికే దక్కుతుందన్నారు. వైసీపీ అధికా రంలోకి వచ్చిన తరువాత ఇసుక మాఫియా పెట్రేగి పోతోందన్నారు. పంచాయితీ అధికారుల కనుసన్నల్లో ఈ అక్రమాలు జరుగుతున్నాయన్నారు. అధికారులే రాజకీయ నాయకుల అవతారమెత్తారన్నారు. ప్రశ్నిస్తే నాయకుల వద్ద నుంచి బెదిరింపు కాల్స్ చేయించి కేసులు బనాయించే స్థితికి దిగజారిపోయారన్నారు. ఇక మోటార్లకు మీటర్ల పేరుతో రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పింఛన్లకు తెలుగుదేశం పార్టీ అభిమానులు అనర్హులంటూ నోటీసులు జారీ చేయడం బాధాకరమన్నారు. ఇళ్ల బిల్లులు పెండింగ్ పెట్టడం, రెక్కాడితే కానీ డొక్కాడని పేద వృద్ధుల జీవితాలతో చెలగాటం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గాలి చలపతినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఇక ఎస్టీ కాలనీలో మద్యం షాపు నిర్వహించి కల్తీ మద్యాన్ని తాగించి, సంపాదించిన కూలీ డబ్బులను కూడా ఇంటి వద్ద ఇవ్వకుండా మద్యం షాపులో తగలెడుతున్నారన్నారు. కాగా పుస్తెలను కూడా తెగనమ్మి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని మహిళలు తమ గోడును వెళ్ల బోసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్, తొండు గున్నయ్య, ఎస్సీ సెల్ నాయకులు సాలి రాజా, బాలగున్నయ్య, సురేష్, కిష్టయ్య, యువ నాయకులు సుబ్రహ్మణ్యం, కాటయ్య, వెంకటసుబ్బయ్య, లోకేష్, గురవయ్య, మస్తాన్, గంగరామయ్య, సాయి, వెంకటయ్య, హరికృష్ణ, భాగ్యలక్ష్మి, లక్ష్మమ్మ, ప్రభావతి, వీరమ్మ, వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరి పట్టణంలో నేదురు మల్లీ సందడే సందడి

విశాలాంధ్ర -వెంకటగిరి: తిరుపతి జిల్లా అధ్యక్షులు గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా వెంకటగిరి విచ్చేసిన సందర్భంగా వెంకటగిరి లోని నాయకులు ,కార్యకర్తలు నేదురుమల్లి అభిమానులు రామ్ కుమార్ రెడ్డి ని ఘనంగా సత్కరించి స్వాగతించారు అభిమానులు కార్యకర్తలతో ఆయన నివాసం కిక్కిరిసి పోయింది పట్టణ ప్రముఖులు ఘనంగా శాలువాలతో సన్మానించారు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, వెంకటగిరి ఎమ్మార్వో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ గంగా ప్రసాద్ ఇతర అధికారులు పుష్పగుచ్చాలతో అభినందించారు.

ప్రతినెల ఒకటవ తేదీనే తలుపు తట్టి పెన్షన్ పంపిణీ : ఆర్.కె.రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గంలో జగనన్న ప్రభుత్వంలోనే ప్రతి నెల ఒకటవ తేదీనే తలుపు తట్టి పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి శ్రీమతి ఆర్కే రోజా తెలిపారు. నగరిలో బుధవారం జరిగిన నగరి మండల మరియు మునిసిపల్ వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. దివంగత నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పార్టీ లకు అతీతంగా అర్హులందరికీ పెన్షన్ లు ఇచ్చారని తెలిపారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీ లు టిక్ పెడితేనే పెన్షన్ లు ఇతర కార్యక్రమాలు చేయడం జరిగిందని విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గౌరవం గా ఎవరైతే పెన్షన్ కు అర్హులో మీ ఇంటికి వాలంటీర్స్ వచ్చి డిటైల్స్ అప్లోడ్ చేసి ఒకటవ తేదీనే తలుపు తట్టి పెన్షన్స్ ఇస్తున్నారని వివరించారు. నగరి రూరల్ మండలం మండలంలో 5463 మందికి 1,46,73,000 రూపాయలు పెన్షన్ లు ఇస్తుండగా, కొత్తగా 139 మందికి 3,93,250 రూపాయలు పెన్షన్ల నిమిత్తం మంజూరు చేశారని చెప్పారు. మండలంలో ప్రస్తుతం మొత్తం 5602 మందికి 1,50,66,250 రూపాయలు అదేవిధంగా నగరి మున్సిపాలిటీ 7581 మందికి 2,10,04,750 రూపాయలు పెన్షన్ లు ఇస్తుండగా, కొత్తగా 214 మందికి 60,10,00 రూపాయలు పెన్షన్ల నిమిత్తం మంజూరు చేశారని చెప్పారు. మండలంలో ప్రస్తుతం మొత్తం 7795 మందికి 2,16,05,750 రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో నగరి మునిసిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లు మండల ఎంపీపీ వైస్ ఎంపీపీలు కౌన్సిల్లర్లు ఎంపీటీసీలు సర్పంచులు ప్రజా ప్రతినిధులు ఎంపీడీఓ ఎమార్వో తదితరులు మండల అధికారులు పాల్గొన్నారు.

దై నందిత కార్యక్రమాలకు క్యాలెండర్లు అవసరం

విశాలాంధ్ర- సత్యవేడు: నిత్య దైనందిత వ్యవహారాలకు క్యాలెండర్ ఆవశ్యకత ఎంతో ఉన్నట్లు స్థానిక ఎమ్మెల్యే ఆది మూలం చెప్పారు.బుధవారం సత్యవేడు బేరిశెట్టి కళ్యాణ మండపంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి 2023 విశాలాంధ్ర నూతన కాల పట్టికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ నిత్య దైనందిత వ్యవహారాలకు క్యాలెండర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ముఖ్యంగా ప్రయాణాలకు, శుభకార్యాలకు,తిథి నక్షత్రాలు చూడడం అనాదిగా వస్తున్న ఆచారం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ పరిశీలకులు దయాసాగర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా కార్మిక సంఘ అధ్యక్షులు బిరేంద్ర వర్మ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాలాజీ రెడ్డి, తహసిల్దారు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో బాల గణేష్, గ్రామ సర్పంచ్ బజర రమేష్, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ర్యాలీ నిరసన కార్యక్రమం

విశాలాంధ్ర-వెంకటగిరి: కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు గారిని అడుగడుగునా అడ్డుకున్నందుకు నిరసనగాజగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా స్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రతిపక్షాలు అణిచివేతకు గురి చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ.. అప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా జీవో నెంబర్-1 కాపీలను తీసుకోని... వెంకటగిరి పార్టీ కార్యాలయం నుండి క్రాస్ రోడ్ అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్ళి నిరసన తెలిపి అంబేడ్కర్ విగ్రహం వద్ద మీడియా సమావేశాలు నిర్వహించి చీకటి జీవో పత్రములను తగలబెట్టిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ ఖాదర్ బాషాను విమర్శించడం సబబు కాదు.

విశాలాంధ్ర -వెంకటగిరి:రాష్ట్ర మైనారిటీ హక్కుల సమితి అధ్యక్షుడు ఫరూక్ షుబ్లీ అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం... జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ తాజుద్దీన్.తిరుపతి జిల్లా వెంకటగిరిలో జిల్లా డైరెక్టర్ తాజుద్దీన్ సమావేశం నిర్వహించారు. ఆంధ్రరాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ హాజీ ఖాదర్ బాషా ఆదేశాలు మేరకు, తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సిరాజ్ బాషా సూచనలు మేరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఆస్తులు మనమే కాపాడుకోవాలి అనే దానిమీద తిరుపతి జిల్లా వక్ఫ్ బర్డ్ డైరెక్టర్ పఠాన్. తాజుద్దీన్ మాట్లాడారు. నగరి నియోజకవర్గం పుత్తూరులో మసీదే ముఖద్దస్ ను కూల్చడానికి రైల్వే శాఖ అధికారులు మసీదు కమిటీకి నోటీసులు జారీచేశారు. దానికి సంభందించి రాష్ట్ర వక్ఫ్ బర్డ్ చైర్మన్ అయిన హాజీ ఖాదర్ బాషా పై... మైనారిటీ రాష్ట్ర హక్కుల సమితి అధ్యక్షుడు ఫరూక్ షుబ్లీ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సిరాజ్ బాషా మరియు జిల్లా డైరెక్టర్ తాజుద్దీన్ ఖండించారు. వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ ఆస్తులను మనం కాపాడుకుంటాం అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిస్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కానీ నిజానిజాలు తెలుసుకోకుండా వక్ఫ్ బర్డ్ చైర్మన్ ఖాదర్ బాషా పై లేనిపోని ఆరోపణలు చేయడం మనుకోవాలని, లేని పక్షంలో ఫరూక్ షుబ్లీ పై ఆందోళనలు చేపడతామని తాజుద్దీన్ హెచ్చరించారు.

చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి హుండీలు తెరిచి లెక్కించుట జరిగినది.3 నెలలు23 రోజులకు గాను రూ"59,10,449/-లు నగదు, విదేశీ కరెన్సీ దిరహమ్స్-320, ఒమన్ 100 బైసా ఆదాయం చేకూరినది. ఈ కార్యక్రమంలో ఛైర్మన్, దువ్వూరు బాల చంద్రా రెడ్డి, కళత్తూరు రామ మోహన్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్ రెడ్డి, శ్రీమతి నాయుడు కుప్పం నాగమణి, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు ముంగుర అమరావతి, దేవస్థానము అర్చకులు, సిబ్బంది, మెప్మా సభ్యులు, విశ్రాంతి బ్యాంకు ఉద్యోగులు, గూడూరు దేవాదాయ శాఖ, ఇన్స్పెక్టర్, యస్. శ్రీలత పర్యవేక్షణలో, కార్యనిర్వహణాధికారి అళ్ళ శ్రీనివాస రెడ్డి సమక్షంలో లెక్కింపు పూర్తి చేయుట జరిగినది.

నల్ల చట్టాలతో తిరోగమనంలో జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నల్ల చట్టాలతో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తిరోగమనంలో పయనిస్తు న్నారని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. ఈ మేరకు వారు బుధవారం శ్రీకాళహస్తిలో విలేకరులతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచకాలకు, దోపిడీకి తట్టుకోలేక ప్రజలంతా సంఘటితమై జగన్ కు వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపుతూ లక్షలాదిగా వీధుల్లోకి రావడాన్ని చూసి జీర్ణించుకోలేక నల్ల చట్టాల ద్వారా పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడాన్ని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి పిలుపునిచ్చారు. భారతదేశంలో ఎక్కడా లేని నిర్బంధాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే అమలు చేయడానికి జగన్మోహన్ రెడ్డి డా.బి.ఆర్.అంబేద్కర్ ఇచ్చిన పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని కూడా పక్కన పెట్టేసి నాటి వలసవాదులైన ఆంగ్లేయుల చట్టాలను అరువు తెచ్చుకుం టున్నాడని శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్ మిన్నల్ రవి ఆరోపించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసు వ్యవస్థ, అందుకు విరుద్ధంగా అధికార వైసీపీ కార్యక్రమాలకు ఒకరకంగా... ఇతర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల వారు నిర్వహించుకునే సభలకు లేనిపోని నిబంధనలతో అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు. అలాగే సభలు సమావేశాలు జరిగినప్పుడు అనూహ్యంగా వచ్చే జన ప్రవాహాన్ని నియంత్రించడం అనేది పోలీసు శాఖ యొక్క ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేస్తూ, అలాగే వరుసగా జరిగిన కందుకూరు, గుంటూరు తొక్కిసలాట సంఘటనలపై సీబీఐ విచారణ జరిపించి నిజానిజాల నిగ్గు తేల్చాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం, ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలలో గూడు కట్టుకున్న అసంతృప్తి జ్వాల ఎలా ఉందో తెలుసుకోవాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహించిన మొన్నటి కందుకూరు సభకు అంచనాలకు మించి వచ్చిన ప్రజలను చూస్తే అర్థం అవుతుందని.. అలాగే బుధవారం నుంచి కుప్పంలో స్థానిక శాసనసభ్యు నిగా చంద్రబాబు నాయుడు పర్యటించకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్న అధికార యంత్రా ంగం తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లు ఉందని, ఎన్నికల ముందు ఒక రీతిగా, తరువాత ఇంకో రీతిన జగన్మోహన్ రెడ్డి తన దుర్మార్గమైన వ్యక్తిత్వాన్ని ప్రజలకు రుచి చూపిస్తున్నాడని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి ఉమేష్ రావు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారమనేది శాశ్వతంగా ఒక్కరి దగ్గరే ఉండిపోదనే విషయాన్ని జగన్మోహన్ రెడ్డికి తెలియజేసే రోజులు అతి దగ్గరలోనే ఉందని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరిస్తూ, బ్రిటిష్ పాలకుల నాటి 1861 పోలీసు చట్టాన్ని అనుసరించి సెక్షన్ 30 ను దుర్వినియోగపరచేలా ప్రజల గొంతు నొక్కడానికి జారీ చేసిన జీవో సంఖ్య 1 ను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ జిలానీ, వజ్రం కిషోర్, మునిరాజా యాదవ్, బీమాల భాస్కర్, మణి, సుబ్రహ్మణ్యం నాయుడు, చింతగింజల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

కుప్పం చంద్రబాబు పర్యటనలో టెన్షన్ టెన్షన్

ఉద్రిక్తత నడుమ చంద్రబాబుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - కుప్పం: చంద్రబాబు కుప్పం నియోజకవర్గ మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజున శాంతిపురం మండలం లో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. మొదటి రోజు చంద్రబాబు పర్యటన కార్యక్రమానికి శాంతిపురం మండలం 121 పెద్దూరు గ్రామానికి వెళ్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, నేతలను చంద్రబాబు పర్యటనకు అనుమతులు లేవని బహిరంగ సభలకు రోడ్ షోలకు ప్రజలు వెళ్లకూడదని పోలీసులు అడుగు అడుగునా అడ్డుకున్నారు. పలుచోట్ల కార్యకర్తలకు పోలీసులకు మధ్య వాగ్వివాదాలు, తోపులాట చోటుచేసుకుంది. దీంతో తెదేపా కార్యకర్తలపై లాఠీ చార్జ్ చేసినట్లు తెలుస్తోంది. చంద్రబాబు ప్రచార రథాలను సైతం పోనివ్వకుండా ప్రచార రథాల తాళాలు తీసుకుని డ్రైవర్ను అరెస్ట్ చేశారు. అయినప్పటికీ లెక్కచేయకుండా కుప్పం తెలుగు తమ్ముళ్లు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. బాబు పర్యటనలో జరిగిన సంఘటనలపై తెదేపా నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ... :రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు విధించిన నిబంధనలు జగన్? సభలకు వర్తించవా అని ప్రశ్నించి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణను జగన్మోహన్ మోహన్ రెడ్డి చూసి తట్టుకోలేకపోతున్నారని, జగన్ ఎన్ని జీవోలు తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత ప్రజాయాత్రలు ఆపే ప్రసక్తే లేదని వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ...:తెలుగుదేశం పార్టీ అధినేత నిర్వహిస్తున్న సభలను, కార్యక్రమాలను అడ్డుకునేందుకే చీకటి జీవోలు జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మా కుప్పం నియోజకవర్గం చంద్రబాబు సొంత నియోజకవర్గం అని, మా అధినేత సొంత నియోజకవర్గంలో పర్యటించేందుకు ఇలాంటి కఠిన చర్యలు పోలీసు శాఖను వాడుకొని దుష్ట చర్యలకు పాల్పడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. మా కుప్పం ప్రజల గుండెల్లోనుంచి మా అధినేత చంద్రబాబు ను ఎన్నటికీ చెరపలేరని స్పష్టం చేశారు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఇలాంటి అంక్షాలు విధించలేదని, ఇలాంటి దారుణాలు ఎప్పుడూ చూడలేదని అన్నారు.

పేదలను దనికులు చేయడమే సీఎం జగనన్న లక్ష్యం

-ఓట్లను డబ్బుకు అమ్ముకోకండి

అన్ని రాష్ట్రాలు మన వైపే చూస్తోంది: ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్రంలోని పేదలను దనవంతులుగా చేయడమే రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధ వారం మండల కేంద్రంలో ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎ స్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికలు పేదలకు దనికల మధ్యే జరుగుతుందని, టీడీపీ మోసాలకు ఓట్లను అమ్ముకో వద్దని అన్నారు. ప్రజలకు 'పూలబాట వేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని, ప్రజలకు నరకాన్ని చూపించే ప్రభుత్వం చంద్రబాబుది అని గుర్తు చేశారు. చంద్ర బాబు నిత్యం పదవికోసమే పోరాటం చేస్తూ నమ్మిన ప్రజలను మోసం చేయడమే అంజెండాగా చేసుకునడని అన్నారు. బాబుకు దమ్ము ధైర్యం జగనన్న ప్రకటించిన సంక్షేమాలను రద్దు చేసారని చెప్పి ఎన్నికల్లోకి రావాలని సవాల్ విసిరాడు. జన్మభూమి కమిటీలను అడ్డుపెట్టుకుని ప్రజా ధనాన్ని దోచుకోవడమే కాకుండా ఓట్ల కోసం మహిళా తల్లులను పసుపు కుంకుమ పేరుతో నిలువన మోసం చేశారని అలాంటి బాబు మహిళలను ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. కుల వృత్తులను ప్రోత్సాహించిన బాబు.. నేరు అధి కారం కోసం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పడం చెయ్యాలు. వేదాలు వల్లించి నట్లుందని అన్నారు. ఈ క్రమంలోభాగంగా మండలంలో నూతనంగా, 259 మందికి నూతన పింఛన్లను అందించారు.

-మద్యం అమ్మకాలు నేరం :అక్ర మద్యం అమ్మకాలు చేయడం నేరమని ఏఈఎస్ మధుమోహన్ రావు అన్నారు. కార్వేటినగరం పెద్ద దనితవాడలో అక్రమ మద్యం అమ్మకాలు చేస్తూ పరివర్తనలో భాగంగా మానుకున్న 83 కుటుంబాలకు రూ.41 లక్ష 25 వేల చెక్కును మంత్రి ద్వారా అందించారు. అనంతరం జగనన్న చిత్రపటానికి లబ్దిదారులు పాలాభిషేకం చేశారు. అలాగే మంత్రి చేతుల మీదుగా పెంచిన నూతన పింఛన్ ను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ తులసి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ ధనంజవక్క, రాష్ట్ర యువత ప్రధాన కోటవ్వమ్మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, ఎంపీడీవా కార్యదర్శి దనంజయరెడ్డి. మోహన మురళీ, తహసీల్దార్ అమర్నార్, పద్మనాభశెట్టి, చందరాజు, పురందర్, విశ్వనాధరెడ్డి. గోపినార్, పలువురు ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

రైతన్నలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం: ఎంపీపీ

విశాలాంధ్ర - పుంగనూరు : మండలంలోని ఆరడుగుంట పంచాయతీ పరిధిలో ఉన్న అమ్మిగాని పల్లి గ్రామ సమీపాన నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు పుంగనూరు సబ్ డివిజన్ డి ఈ విజయన్ ఏడి రవికుమార్ భూమి పూజ కార్యక్రమాన్ని బుధవారం రోజున ఏర్పాటు చేయ డం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీభాస్కర్రెడ్డి భూమిపూజకార్యక్రమంలోపాల్గొని భూమి పూజ చేసి అనంత'రం ఆయన మాట్లాడుతూ రైతన్నలకు నాణ్యమైన విద్యుత్తును అందించడం కోసం రాష్ట్ర విద్యుత్ భూగర్భ ఘనులు అటవీశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు నూతన విద్యుత్ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తూన్నామన్నారు తద్వారా మండలంలో. లో వోల్టేజ్ సమస్య పరి ష్కారం కావడం జరుగుతుందని తెలియజేశారు ప్రజాసంక్షేమం కోసం విద్యుత్ శాఖలో అనేక సంస్కరణలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని రావడం జరిగిందని ఈ సంస్కరణలకు ప్రజలు కూడా స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని కోరారు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ప్రజలు రైతన్నలు కొట్టాలని పిలుపునివ్వడం జరిగింది నాణ్యమైన విద్యుత్ అందించే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరప్ప ఎంపిటిసి నంజుండప్ప నాయకులు రెడ్డప్ప విద్యుత్ అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఐటి కన్వీనర్లు నీయమకం

విశాలాంధ్ర - కార్వేటినగరం : పార్టీ ఆదేశాల మేరకు కార్వేటి నగరం బిజెపి కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు తెలియజేయడం ఏమనగా, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి మండలంలోనూ ఐటి ఇన్చార్జిలు మరియు సోషల్ మీడియా కన్వీనర్లను నియమించాలని తెలియజేశారు. పార్టీ ఆదేశాల మేరకు బుధవారం శ్రీ అంబురు హరిబాబును సోషల్ మీడియా కన్వీనర్గా,ఐటి ఇంచార్జిగాను నియమించడమైనది. అనంతరం హరిబాబు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తన్నానని తెలిపారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడమే జగన్ లక్ష్యం

- వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : ఐరాల మండలంలోని ఏం పైపల్లి పంచాయతీ కేంద్రంలో ని సచివాల యంలో అర్హులకు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మాజీ సర్పం చుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి తెలియజే శారు.బుధవారం స్థానిక సర్పంచ్ జమున, నాయకులు మునుస్వామి రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ప్రమీల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు సూచనలతో గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి సచివాలయ పరిధిలో స్పందన అర్జీలు స్వీకరించడం జరుగుతుందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సచివాలయాలు పనిచేస్తున్నాయని. నూతన పింఛన్లు సైతం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వాటిని విడుదల చేయడం జరిగిందని, నిర్దేశించిన సమయంలోపు సమస్యల పరిష్కరించేం దుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పులిచెర్లలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్లలో బుధవారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ స్టేషను ఎస్ఈబీ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మధుమోహన్ రావు, సర్పంచ్ రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ ఈ స్టేషన్ పరిధిలో నాటు సారా తయారీ ఇసుక అక్రమ రవా ణాను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబీ అసిస్టెంట్ సూపర్ డెంట్ చంద్రశేఖర్ నాయుడు సీఐ శ్రీరాములు ఎస్సై మస్తాన్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకులు,కార్యకర్తల సంక్షేమమే మంత్రి ధ్యేయం

- వైకాపా ప్రజా ప్రతినిధుల కితాబు

విశాలాంధ్ర - చౌడేపల్లె : వైకాపా నాయకులు,కార్యకర్తల సంక్షేమమే మంత్రి పెద్దిరెడ్డి ధ్యేయమని వైకాపా ప్రజాప్రతినిధుల కితాబునిచ్చారు.బుధవారం మంత్రి ఆదేశాల మేరకు చౌడేపల్లి మండలం తెల్లనీళ్లపల్లిలో టిడిపి గుండాల దాడిలో గాయపడిన ఇద్దరు వైకాపా నాయకులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఇందులో గడ్డం వారిపల్లి ఎంపీటీసీ సభ్యులు శ్రీరాములు,సర్పంచ్ భాగ్యవతి భర్త హరిప్రసాదులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున ఇద్దరికీ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా మంత్రి పెద్దిరెడ్డి ఆదుకోవడానికి ముందుంటారని కొనియాడారు.అందుకే ప్రజలకు పెద్దిరెడ్డి కుటుంబంపై అమితమైన ఇష్టమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దామోదర్ రాజు,ఎంపీపీ రామ్మూర్తి,మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారం,మాజీ ఎంపీపీలు అంజిబాబు,పాల ఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ లడ్డు రమణ,సర్పంచ్ వరుణ్ భరత్,వెంకటరమణ,రమేష్ తదితరులు ఉన్నారు.

పేదలు కోసం పనిచేసే ప్రభుత్వం మనది

విశాలాంధ్ర- పాలసముద్రం : పేదల కోసం పనిచేసే ప్రభుత్వం మనది అని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అన్నారు బుధవారం నాడు మండల కేంద్రంలో కొత్త పెన్షన్లు వారోత్సవాల్లో భాగంగా మండల కేం ద్రంలో నూతన పెన్షన్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చెయ్యనంతగా పేదల కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో పథకాలు తెచ్చి పేదల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని అంతేకాకుండా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తున్నారని ఇంతటి అభివృద్ధి చేస్తున్న ప్రతిపక్షం వాళ్లు పేదలకు మంచి జరగకూడదు అనే లక్ష్యంతోనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రాబోయే ఎన్నికల్లో 175 స్థానాలు ప్రజలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కట్టబెడతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ జడ్పిటిసి అనుబలగన్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయులకే గుర్తింపు

- ఇన్చార్జి ప్రిన్సిపాల్ చంగల్ రాజు

విశాలాంధ్ర - కార్వేటినగరం : గురువులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉంటుందని జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ఇన్చార్జి ప్రిన్సిపాల్ చంగల్ రాజు అన్నారు. బుధవారం డైట్లో ప్రెషర్స్డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎప్పటికి గుర్తింపు ఉపాధ్యాయులకు మాత్రమేనని అలాంటి వృత్తిని ఎంచుకోవడం మీ అదృష్టమన్నారు. ఎందరో శిక్షణ పొంది ఉన్నత స్థాయికి చేరుకున్న డైట్లో విద్యాభ్యాశాలు చేయడం ఓ వరంగా భావించాలని సూచించారు. నేడు ఛాత్రోపాధ్యాయులు చేరిన వారు ఉపాధ్యాయులు ఎదగడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అహల్లాదకరమైన వాతావరణంలో ఉన్న డైట్ రాష్ట్రం విద్యాభ్యాసంలో మొదటి స్థానంలో ఉందని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు శిక్షణ పొందడానికి కార్వేటినగరం డైట్కు వస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో భాగంగా ఛాత్రోపాధ్యాయులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకటుకుంది. అలాగే విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో ప్రతిభ చూపిన ఛాత్రోపాధ్యాలకు మెమొంటోలనుఅందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,ఛాత్రోపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

- పర్యవేక్షించిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి,మునితుకారాం

విశాలాంధ్ర - చౌడేపల్లె : చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలం,దిగువపల్లి పంచాయతీలో వెలిసిన ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ కిందన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు బోయకొండ భవాని నగర్ నుంచి బోయకొండ షాపింగ్ కాంప్లెక్స్ వరకు నాలుగు లైన్ల రహదారి వెంబడి విద్యుత్ స్తంభాల ఏర్పాటుతోపాటు మొక్కలు నాటే పనులను బుధవారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునీతుకారాంలు పరిశీలించారు.వారి పర్యవేక్షణలో రాజమండ్రి కడియం నుంచి మొక్కలను తెప్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు.బోయకొండ గంగమ్మ ఆలయం రాష్ట్రంలో రెండో ప్రముఖ శక్తిక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిందని,ఆలయ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామన్నారు.మొక్కలు నాటడం ద్వారా సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన గాలిని అందించడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు మునిసిపల్ కమీషనర్ నరసింహ ప్రసాద్,పాల ఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ లడ్డు రమణ,యువ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు మిద్దింటీ కిషోర్ బాబు,ట్రాన్స్ కో ఏఈ రాజశేఖర్,పంచాయతీ కార్యదర్శి వసుంధర,నేతలు మల్లికార్జున రెడ్డి,రఘుపతి నాయుడు,మునికృష్ణమ నాయుడు,గంగిరెడ్డి,రెడ్డెప్ప తదితరులు ఉన్నారు.

వైసీపీని ఇంటికి సాగనంపుదాం

-టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 25వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నేతలు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్యుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. వివిధ రకాల కార'ణాలు చూపుతూ పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాల్లో జగన్ సర్కారు కోత విధిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ఆర్థిక భారం భరించలేక పేదల పింఛన్లలో కోత పెడుతోందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ బాధలు పోవాలన్నా... రాష్ట్రం బాగు పడాలన్నా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శులు దశరథ ఆచారి, గురవా రెడ్డి, టీడీపీ నేతలు రావిళ్ళ మునిరాజా నాయుడు, కంఠారమేష్, మిన్నల్ రవి, 25 వార్డు నాయకులు కిట్టు, తెలుగుదేశం పార్టీ నేతలు ప్రకాష్ నాయుడు, కాసరం రమేష్, వజ్రం కిషోర్, ఆర్ముగం, దొరబాబు, మోహన్ గౌడ్, సుబ్బయ్య, బుజ్జి, షాకీరాలీ తదితరులు పాల్గొన్నారు.

'ఎఫ్ఎంసి' క్షేత్ర ప్రదర్శన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి మండలం తొండమనాడులోబుధవారం ఎఫ్ఎంసి ఆధ్వర్యంలో ఫెర్టెర్ర క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వరి పంటలలో మొదటి దఫా ఎరువులతో పాటు ఎఫ్ఎంసి ఫెర్టెర గుళికలను ఎకరానికి 4కిలోలు చల్లుకోవడం ద్వారా వరిలో వచ్చు కాండం తొలుచు పురుగు ఉధృతి నివారించ వచ్చన్నారు. అదేవిధంగా మంచి పిలకలు వచ్చేలా దోహద పడతాయని వారు చెప్పారు. రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెటింగ్ ఇగ్నిషన్ ఎక్జిక్యూటివ్ యస్ సతీష్, రైతులు పాల్గొన్నారు.

ఎన్ జీ ఓ నాయకులకు ఘన సన్మానం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పుంగనూరు నియోజకవర్గ ఏపీ ఎన్జీవో ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శిగా స్వర్ణలత ఎన్నికయ్యారు.పులిచెర్ల పీహెచ్ సి లో సుబ్రహ్మణ్యం సీనియర్ అసిస్టెంట్ గా, స్వర్ణలత ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పులిచెర్ల పీహెచ్ సి లో బుధవారం వైద్య అధికారిని షమామ రెహమాన్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి... పింఛన్లు పెంచి ఇస్తున్నాం..

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు - చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - చిత్తూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ మొత్తాన్ని పెంచి ఇస్తున్నామని, ఇదివరకు ఇస్తున్న పెన్షన్కు రూ.2,500కు రూ.250 కలిపి మొత్తం రూ.2,750 పంపిణీ చేస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పింఛన్ వారోత్సవాల పురస్కరించుకొని బుధవారం సాయంత్రం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో 95శాతం వరకు అమలు చేయడం జరిగిందన్నారు. కుల, మత, వర్గ భేదాలు లేకు ండా అర్హులైన ప్రతి ఒక్కరికి సిఫార్సులతో పనిలేకుండా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి కొంతమంది పింఛన్లు నిలిచాయని... వీటిని పునరుద్ధరించేందుకు మంత్రులు, సీఎం గారు ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. నగర మేయర్ ఎస్. అముద మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తున్నామన్నారు. నగర కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ... నగరపాలక సంస్థ పరిధిలో కొత్తగా 506 మందికి పింఛన్లు మంజూరయ్యాయని, అర్హులైన వారు సరైన పత్రాలతో ఎప్పుడైనా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. డిప్యూటీ మేయర్ ఆర్. చంద్రశేఖర్ మాట్లా డుతూ... చిన్నపాటి కారణాలతో నిలిచిపోయిన పెన్షన్లకు సంబంధించి వార్డు కార్పొరేటర్లు, వార్డు కార్యద'ర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి వారిని అర్హుల జాబితాలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుప ునిచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ లోని లబ్ధిదారులకు వైయస్సార్ పెన్షన్ మొత్తం రూ.4.88 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్ పంపిణీ చేశారు. పలువురు వృద్ధులకు పింఛన్ నగదును అందించారు. వైయస్సార్ బీమా పథకం ద్వారా 10వ వార్డుకు చెందిన యమునకు రూ.లక్ష పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీఎంఎం గోపి, నగరపాలక అధికారులు, వార్డ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదల పాలిట పెన్నిధి జగన్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: రాష్ట్రం లోని పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పెంచిన పింఛన్లతో పాటు కొత్తగా మంజూరైన 421 మందికి అధికారులు నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ ప్రభుత్వము చేపట్టనన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ కు దక్కిందన్నారు. దుష్ప్రచారాలు విని అమాయకులు మోసపోరాదన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని కలకాలం ఆదరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ,ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్ వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి ,ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి ,తహసిల్దార్ బెన్ను రాజ్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర్, ఎంపీటీసీలు షబీనా చాన్ భాష హేమచంద్ర స్వాతి కమలాపతి రెడ్డి, సర్పంచులు ఉమాదేవి ,వాణి ప్రియ నాయకులు ప్రకాష్ రెడ్డి ,దొరస్వామి, కిషోర్ కుమార్ రెడ్డి ,దత్తాత్రేయ రెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నగరిలో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర- నగరి : నగరిలో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలని, నగిరి చిత్తూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ కోరుతూ ఈరోజు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్యులు పర్యాటక సాంస్కృతిక క్రీడా శాఖ మంత్రి గారు శ్రీమతి ఆర్కే రోజా సెల్వామని గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో పుత్తూరులో ఆర్టీవో కార్యాలయం ఉన్నందున ఎఫ్ సి కి లైసెన్స్ తీసుకోవడానికి అనుకూలంగా ఉన్నది. కానీ జిల్లా విభజన జరిగిన తర్వాత ఆర్టీవో కార్యాలయాన్ని చిత్తూరుకు మార్చడం. నగిరి నింద్ర విజయపురం నుంచి వెళ్లాలంటే ఎక్కువ ఖర్చుతో శ్రమతో కూడుకున్న పని, నగిరి చిత్తూరు బస్ సౌకర్యం కూడా లేదు. అవునా నగిరి నియోజకవర్గం పరిధిలోనే ఆర్టీవో కార్యాలయాన్ని తీసుకురా వాలని రాష్ట్ర మంత్రి గారిని కోరడం జరిగింది. అదే ఒక విధంగా వేలాది మందికి ఉపయోగకరంగా ఆర్టీవో కార్యాలయాన్ని నగిరి లో ఏర్పాటు చేసి ఆటో ట్యాక్సీ పేదలను ఆదుకోవాలని కోరారు.నగిరి చిత్తూరుకు బస్సులు కూడా ఏర్పాటు చేయాలని నగిరి నుంచి చిత్తూరుకు వెళ్లాలంటే బస్సులు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఆర్టీవో కార్యాలయం అన్నీ కూడా ఏర్పాటు చేస్తామని, నగరికి చిత్తూరుకు బస్సు ఏర్పాటు చేసే దానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య. పట్టణ కార్యదర్శి వేలన , నాయకులు భాష శేఖరు సత్తార్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

చీకటి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-పలమనేరు: సిపిఐ పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం ఘాటు విమర్శ వైఎస్ఆర్సిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సభలు, సమావేశాలు పెట్టకూడదు, మీటింగ్లో పెట్టకూ డదు అని నిన్న విడుదల చేసిన జీవోను వెంటనే ఉపసంహరించకపోతే 2024లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈరోజు పత్రిక విలేకరుల సమావేశంలో సిపిఐ పలమనేరు నియోజకవర్గ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, పలమనేరు పట్టణ సిపిఐ కార్యదర్శి బుగ్ర మంజునాథ్ బాబులు ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధిని పక్కనపెట్టి ,నవరత్నాల పేరుతో కొంతమందికి సంక్షేమ పథకాలు అందిస్తూ, మరి కొంతమందికి మోసం చేస్తూ ఉన్న విధానాలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నరని అక్కుశతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉన్నఫలంగా ప్రతిపక్ష పార్టీల గొంతులు నొక్కడానికి చీకటి జీ వో ను విడుదల చేయడం దుర్మార్గమని ఘాటుగా విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన జి. ఓ వెంటనే ఉపసంహరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమ చేపట్టి వలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఏం తల్లీ ఏమైనా సమస్యలు ఉన్నాయా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వి.కోట: ఏం తల్లీ ఏమైనా సమస్యలు ఉన్నాయా... అమ్మవడి అందుతోందా.. పెన్షన్ వస్తోం దా.. ఇళ్లు మంజూరైందా.. అంటూ స్థానిక శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడ ప్రతి గడప కూ చేరుకొని ఆరా తీస్తే సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. బుధవారం మండల కేంద్రమైన వి. కోట మేజర్ పం చాయతీ పరిధిలోని గంగమ్మ గుడి వీధి, బంగ్లాచేను, నారాయణ నగర్, వినాయక నగర్ తదితర ప్రాంతాల్లో గడప గడపకూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వం నవరత్నాల పథకాల్లో భాగంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలు సుకు ంటూ ముందుకుసాగారు. కార్యక్రమంలో ఎంపిపి కె. యువరాజ్, వైస్ ఎంపిపిలు లక్ష్మన్ రెడ్డి, డా, తమీం ఖాన్, సింగిల్ విండో చైర్మన్ దవనం భక్తవత్సలం, గోపిరెడ్డి, వి. కోట గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎస్. ఎ. అక్మల్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, జిల్లా పరిషత్ ముఖ్య సలహాదారు ఎస్. ఎ. గౌస్, ఇతర పంచాయతీ ల సర్పంచులు దామోదర్, సుభాష్, ఇంద్రేష్, స్థానిక ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు బీడా బాబు, కుమార్ రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.98కోట్లు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,98,43,982లు వచ్చింది. ఆలయ కార్య నిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 305.8 గ్రాముల బంగారం, 338.490 కిలోల వెండి, విదేశీ కరెన్సీ 235 నోట్లు వచ్చాయి. ఈ ఆదాయం గత నెల 16వ తేదీ నుంచి ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

తిరుపతిలో రోప్ వే ప్రాజెక్ట్ సాద్యాసాధ్యాల కోసం త్వరలో అధ్యయనం

- తిరుపతి ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర -తిరుపతి: ట్రాఫిక్ చిక్కుముడిలో చిక్కకుండా నగర ప్రయాణం తిరుపతి నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు అలాగే దైవ దర్శనానికి విచ్చేసే యాత్రికులకు మరచిపోలేని అనుభూతి కల్పించేందుకు పర్వతమాల పరియోజన కార్యక్రమం క్రింద "రోప్ వే" ఏర్పాటు చేయాలనీ డిసెంబర్ నెలలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ప్రకాష్ గౌర్ గారితో భేటీ అయిన సంగతి విదితమే. ఇదిలా ఉండగా దేశవ్యాప్తంగా 10 రోప్వే ప్రాజెక్టుల కోసం సాధ్యాసాధ్యాల అధ్యయనం చేపట్టాలని అందులో భాగంగా తిరుపతిలో రోప్ వే ప్రాజెక్ట్ సాద్యాసాధ్యాలపై నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ అధ్యయనం చేసేందుకు ఆదేశించారని సమాచారం. నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా పర్వతమాల పరియోజన కింద రోప్వే ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాచే ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సంస్థ అని తిరుపతి ఎంపీ గురుమూర్తి తెలియజేసారు. తిరుపతిలో 4 కి.మీ, చెన్నై మెరీనా బీచ్ లైట్ హౌస్ నుండి బీసెంట్ నగర్ మధ్య రోప్వే 4.60 కి.మీ, మహారాష్ట్రలోని మాథేరన్లో ఈ ప్రాజెక్టు 5 కి.మీ, ప్రయాగ్రాజ్ లోని శంకర్ విమాన మండపం నుండి త్రివేణి పుష్ప్ మరియు ఉల్టా క్విలా వరకు, ఉత్తర ప్రదేశ్ బృందావన్లోని బాంకే బిహారీ పార్కింగ్ నుండి ఆలయానికి (4 కి.మీ), ఉత్తరప్రదేశ్ దుర్గ ధార జలపాతం నుండి కపిల్ ధార జలపాతం, అమర్కంటక వరకు 3.00 కి.మీ, మధ్యప్రదేశ్లోని మాండ్లాలో (3 కి.మీ), మధ్యప్రదేశ్లోని ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగ్ (2 కి.మీ), మధ్యప్రదేశ్లోని ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగ్ (2 కి.మీ), గుజరాత్ సబర్మతి రివర్ ఫ్రంట్, అహ్మదాబాద్ (3 కి.మీ) మరియు రాయ్గడ్ కోట, మహారాష్ట్రలోని మహద్ (1.50 కి.మీ). ఈ ప్రాజెక్టులలో త్వరలోనే అధ్యనం చేయనున్నారని సమాచారం.

ప్రణాళిక బద్ధంగా సంక్షేమ పథకాలు అమలు

- ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రణాళిక బద్ధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని సత్యవేడు నియోజకవర్గం ఎమ్మె ల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు మండల కేంద్రంలో బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి అధ్యక్షతన పింఛను పంపిణీ కార్యక్రమం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దయాసాగర్ రెడ్డి, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, ఎ ఎం సి డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి, బి ఎన్ కండ్రిగ పంచాయతీ సర్పంచ్ బూదూరు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కే ఎం రాజు, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి జి గురవ య్య, దేవత సంజీవయ్య, కేతారి ప్రసాద్, పీవీకండ్రిగ సర్పంచ్ యనముల ప్రసాద్‌పాల్ కోటమ్మ,. తులసి యాదవ్, శంకర య్య యాదవ్, వెంకటయ్య యాదవ్, కార్యకర్తలు తదితర నాయకులు ఎంఎ టీసీలు, సర్పంచులు పాల్గొన్నారు. అనం తరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి సిసి రోడ్లు పనులు పూర్తి చేసి సదరు కాంట్రాక్టర్లు అజయ్ కుమార్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, వెంకటరమణ నాయు డులు, సిసి రోడ్డు ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో సిసి రోడ్డు ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో త్రివిక్ర మరావు, అధికారులు పంచాయితీరాజ్ డిఇ మధుసూదన్ రావు, విద్యాశాఖ అధికారి, కే రవీంద్రనాథ్, మండల వ్యవసాయ శాఖ అధికారి భారతి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య. తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ వన్‌ను రద్దుచేయాలి: సిపిఐ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సూళ్లూరుపేట పట్టణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి రోడ్ షోలు సభలు నిర్వహించకూడదని జీవో నెంబర్ వన్ ను విడుదల చేయడం జరిగింది దీనిలో భాగంగా సూళ్లూరుపేట పట్టణ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు మోదుగుల పార్థసారథి మాట్లాడుతూ 1861 పోలీస్ శాఖ చట్టాన్ని అమలు చేస్తున్నదని దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ప్రజలు మీద రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ప్రభుత్వంపై చేస్తున్నటువంటి వ్యతిరేక విధానాలను నిరసన ద్వారా తెలియజేసే హక్కును కాలరాస్తున్నదని ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరిస్తున్నదని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆనంద్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఏ బాలయ్య, సిపిఐ నాయకులు తొండ అశోక్ బాబు, విజయమ్మ , అనిల్ ,కాలేష్ ,బాలు తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : దళితులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలంటూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సత్యవేడు నియోజకవర్గం అంబాకం చిన్ని రాజ్ డిమాండ్ చేశారుమండలంలోని వివిఎస్‌పురం గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి ధర్మ య్య ఆధ్వర్యంలో బుధవారం సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఏరియా కార్యదర్శి చిన్ని రాజ్ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటూరు రెవిన్యూ పరిధిలో సుమారు 40 ఎకరాల భూమి ని వి ఎస్ పురం దళితులు ఎంతో కాలంగా చెట్టుపుట్ట, ముళ్ళపొదలు కలిగిన భూమిని చదునుచేసుకొని సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నారు సాగు చేస్తున్న భూము లకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ భూములే కాకుండా మండలంలో వందలాది ఎకరాల భూములు స్థానికేతరులు, అనర్హులుకు పట్టాలు ఇవ్వడం ఏమిటని విమర్శించారు, స్థానికే తుల చేతిలో ఉన్న భూములను భూమిలేని నిరుపేదలైనటువంటి హరిజన, గిరిజన, వెనకబడిన, తరగతుల వారికి అందించాలన్నారు.ఇప్పటికే అనేక గ్రామాల్లో భూములు పేదలకు పం చడం జరిగిందన్నారు, అనంతరం కత్తి ధర్మయ్య మాట్లాడుతూ మండలంలో కా టూరు, నీర్పాకోట, గాజుల పెళ్లూరు,పెద్ద పాలివేడు,కంచనపుత్తూరు, ఆలత్తూరు, తదితర గ్రామాల్లో ఇప్పటికీ భూములు అనర్హులు చేతుల్లో ఉన్నాయి ఈ ప్రభుత్వ భూములు పంచడానికి ప్రజలను సమీకరించుకొని రాబోయే కాలంలో పోరా టాలు నిర్వహిస్తామన్నారు, ప్రభుత్వాలు మారిన గ్రామీణ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్య ధోరణి చూపుతుందన్నారు, గ్రామాలకు రోడ్డు సౌకర్యం, స్మశానవాటికకు దారి సౌకర్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంకొరకుపోరాటమేననిఆయనప్రజలకుపిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పీటర్ కృష్ణయ్య, మణియ్య, తిరుమలమ్మ ,లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎ.ఎం.సి.చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డికి అభినందనలు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట నూతన ఏఎంసి చైర్మన్ గా నియమితులైన వైసిపి నాయకులు తంబిరెడ్డి జనార్ధనరెడ్డికి పలువురు నాయ కులు అభినందనలు తెలియజేశారు.మంగళవారం నాయుడుపేట వ్యవ సాయ మార్కెటింగ్ కమిటీ నూతన అధ్యక్షతగా జనార్దన్ రెడ్డిని,ఉపాధ్యక్షులుగా బాల సుబ్రమణ్యం, సభ్యులుగా గుండాల సురేష్ రెడ్డి తోపాటు మరో పదహారు మందిని నూతనంగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. జనార్దన్ రెడ్డి తన కుమారుడు సురేష్ రెడ్డి తోకలిసి నెల్లూరు నగరంలో శాసనసభ్యులు సంజీవయ్య నివాసంలో ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.బుధవారం ఆయన నివాసనికి భారీగా వైసిపి నాయకులు చేరుకొని తంబిరెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈప్రాంతంలో ఎవరు ఆపదలో ఉన్న తెలిసిన వెంటనే పెద్ద మనసుతో వారిని ఆర్థికంగాను హార్దిక ంగాను ఆదుకునేవారు. రాజకీయంగా ఆజాతశత్రువుగా పేరుగాంచిన జనార్దన్ రెడ్డికి ఇంత కాలానికి సరైన పదవి తగ్గడం పట్ల పలువురు హర్ష వ్యక్తం చేస్తున్నారు.ఈసందర్భంగా తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో తనకు ఎఎంసి చైర్మన్ పదవి కట్టబెట్టిన ఎమ్మెల్యే సంజీవయ్యకు కృత జ్ఞతలు తెలియజేశారు. తాను ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం పాటు పడతారని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు (ఆర్ సి డి ఎస్ జలదంకి మదన్ మోహన్ రెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,చదలవాడ కుమార్,పాదర్తి హరినాథ్ రెడ్డి,అన్నమేడు చంద్రారెడ్డి,కౌన్సిలర్లు దారా రవి,కావేరిపాకం అశోక్, బంగారు బాబు,షేక్ షబ్బీర్,పేర్నాటి రాహుల్,షేక్ రహంతుల్లా,పేట చంద్రారెడ్డి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అణచివేసేందుకే జీవో నబంర్ 1

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అప్రజాస్వామిక జీవోను దగ్ధం చేసిన వామపక్ష పార్టీల నాయకులు

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్రంలో ప్రజా గొంతు నొక్కడానికే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అప్రజాస్వామిక జీవో అని వామపక్ష నాయకులు హెచ్చరించారు. సిపిఐ, సిపిఎం, బీఎస్పీ పార్టీల ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకి తిరుపతి అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1 పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జై చంద్ర, బీఎస్పీ పార్టీ నగర అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి చట్టం తెచ్చి ప్రజాస్వా మ్యాన్ని అణిచివేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారని ధ్వజమెత్తారు. ర్యాలీలు, రోడ్ షోలు, సభలు సమావే శాలకు నిరాకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ముఖ్యమంత్రికి వర్తించదా అని అన్నారు. నిన్న రాజమహేంద్రవరంలో నాలుగు కిలోమీటర్ల పైగా ప్రధాన రహదారిపై ప్రజలకు అంతరాయం కలిగిస్తూ ఐదు కిలోమీటర్ల పైగా ర్యాలీగా వెళ్లి బహిరంగ సభ స్థలం దగ్గరికి చేరుకున్నారని అప్పుడు వర్తించదా? ప్రభుత్వ నిబంధనలని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛ ,ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సభలు ,సమావేశాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించే హక్కు, అసమ్మతని తెలియజేసే హక్కు వంటివి దేశ పౌరులందరికీ ఒకేలా ఉంటే ఆంధ్రప్రదేశ్ లో మాత్రం మరోలా ఉంటున్నాయి అని ఇక్కడ ప్రజాస్వామ్యం భావ ప్రకటన స్వేచ్ఛ వంటివి అధికార పార్టీ పెద్దలకు మాత్రమే వర్తిస్తాయని మండిపడ్డారు. తక్షణమే జీవోను రద్దు చేయాలని లేకపోతే అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపై కొచ్చి అధికార పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య, రాధాకృష్ణ, నదియా, నగరకార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఉదయ్ కుమార్, కత్తి రవి,శ్రీరాములు ,ఎన్డి రవి, రత్నమ్మ, పద్మాపరెడ్డి, బలరాం, సిహెచ్ శివ, పి బాల, రామచంద్రయ్య, సూరి, ప్రమీల, పూర్ణ ,అల్లా భాష, సిపిఎం నాయకులు సాయి లక్ష్మి, మాధవ్, నేను తదితరులు పాల్గొన్నారు

మన్నార్ పోలూరులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట :సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారు పోలూరు లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ఇందులో భాగంగానే ప్రభుత్వం నవరత్నాల పథకంతో ప్రజల ముందుకు వచ్చిందని ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువుతున్నాయా లేదా ఎంతవరకు లబ్ది పొందారా అన్న అంశాలపై సవివరంగా సమాచారం తెలుసుకునేందుకే జగన్మోహన్ రెడ్డి ముందుచూపుతో ఆలోచించి గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేలను ప్రజా ప్రతినిధులను స్థానిక నాయకులను ప్రతి ఇంటికి పంపి వివరాలు తెలుసుకుం టున్నారన్నారు.తెల్లవారు జామున పెన్షన్లు మాత్రం అవ్వ తాతల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఒకటో తేదీని పెన్షన్లు అందజేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని సంజీవయ్య పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు కలతూరు శేఖర్ రెడ్డి మాజీ చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోగుల తిరుపాలు ,కృష్ణ బలిజ సంఘం డైరెక్టర్ తుపాకుల ప్రసాద్ ,14వ వార్డు కౌన్సిలర్లు మహేష్ ,12వ వార్డు కౌన్సిలర్ తుపాకుల సుశీలమ్మ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

చదువే అభివృద్ధికి మూలం: ఎంపిపి

విశాలాంధ్ర - నాయుడుపేట : చదువే అభివృద్ధికి మూలం, చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు అని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు.బుధవారం ఆమె నాయుడుపేట మండలంలోని భీమవరం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఈసందర్భంగా మధ్యాహ్నం భోజనంను తనిఖీ చేశారు.నాణ్యమైన భోజనాన్ని మాత్రమే విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచిం చారు.పొరపాట్లు జరిగితే చర్యలు తప్పవన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు.ఆమె వెంట భీమవరం సెక్రటరీ మల్లికార్జున్,ఎం ఎల్ హెచ్ పి వెన్నెల, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సమీర్, వెటర్నరీ అసిస్టెంట్ మధు రావు,అగ్రికల్చరల్ అసిస్టెంట్ దెన్ దీప్ తదితరులు ఉన్నారు.

భవిత కేంద్రంలో బ్రెయిలీ డే వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం బసవయ్యపాళెంలో గల భవిత కేంద్రంలో బుధవారం బ్రెయిలీ డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మండల విద్యాశాఖాధికారిణి భారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బ్రెయిలీ లిపి ప్రాముఖ్యతను ఆమె వివరించారు. ఈ లిపి కారణంగా నేడు ఎంతో మంది అంధులు చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని ఆమె చెప్పారు. బ్రెయిలీ కీర్తిని భారతి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మార్టిన్, ఐఈఆర్ టీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య విద్యపై అవగాహన

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆదేశాల మేరకు తొట్టంబేడు, హరిజనవాడ, ఆదిఆంధ్రవాడలో బుధవారం జరిగిన టీకాల కార్యక్రమంలో గర్భవతులకు హెల్త్ సూపర్ వైజర్ కామరాజు ఆరోగ్య విద్య భోదించారు. గర్భం ధరించిన స్త్రీలు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త మీనాక్షి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవోను రద్దు చేయాలి

-సిపిఐ సిపిఎం టిడిపి పార్టీలో డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని బుధవారం ఉదయం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కుల వద్ద పుత్తూరు సిపిఐ పట్టణ కార్యదర్శి వారు ఆధ్వర్యంలో రాష్ట్రంలో రోడ్ షోలు ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని టిడిపి పార్టీ పుత్తూరు పట్టణ అధ్యక్షులు నాయుడు సిపిఐ పార్టీ పుత్తూరు పట్టణ కార్యదర్శి డి మహేష్ సిపిఎం పార్టీ పుత్తూరు పట్టణ నాయకులు సుబ్రమణ్యం పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ నందు జీయో కాపీని దగ్ధం చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులకు సర్వాధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదం. పోరాడి సాధించుకున్న పౌర హక్కుల్ని ఏ పేరుతో అణచివేసిన వ్యతిరేకిస్తుంది గతంలో ప్రభుత్వం వైఫేయాలను పత్రికలు మీడియా బయటపె డుతున్నాయా అనే కక్షతో జీవో నెంబర్ 2 430 తెచ్చిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఏకంగా ప్రతిపక్షాలు ప్రజాసంఘాలు నోరెత్తకుండా చేయాలనే ఉద్దేశంతో జీవో నెంబర్ ఒకటి తెచ్చారని మండిపడ్డారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు ప్రభుత్వ వైఫల్యం ఎత్తి చూపడానికి ప్రజాసమస్ లో కార్మిక వర్గం పరిష్కారం కానప్పుడు ప్రజలు కార్మికులు రోడ్లు మీదకు వచ్చి నిరసనలు తెలియజేసే హక్కును కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో అరిస్తుందన్నారు. కందుకూరు గుంటూరు ఘటనలను ఆసరా చేసుకుని రాష్ట్ర మునిసిపల్ పంచాయతీ రోడ్లలో సభలు ర్యాలీలు రోడ్ షోలు నిషేధించడం అప్రజా స్వామీకం. రోడ్లు పైన ర్యాలీలు సభలు జరిపితే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి అనుకుంటే గుంటూరు పౌర హక్కులను కాలరాయటానికి ఇటువంటి జీవోలు తీసుకురావడం గమనియం. ఇప్పటికే కార్మికులు రైతులు ప్రజలు తమ కోర్కెలు హక్కుల కోసం ఆందోళన చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం అనిచివేస్తుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గోపి, కృష్ణారెడ్డి, రమేష్, రవి, మనీ, సెలవరాజా చారి సిపిఎం నాయకులు పురుషోత్తం, భాష, భాస్కరు, రమేష్ ,బబ్లు ,ధన, టిడిపి రూరల్ మండల కార్యదర్శి బాలాజీ,పట్టణ కార్యదర్శి ధనపాల్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నవీన్ యూత్ ప్రెసిడెంట్ హరి తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తూరు సిద్ధార్థ కాలేజ్ చైర్మన్ డాక్టర్ అశోక్ రాజు జన్మదిన ఘనంగా వేడుకలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల కేంద్రంలోని పుత్తూరులో సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కొండూరు అశోక్ రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థులకు ఆధ్యాపకులకు ముగ్గులు పోటీలు హిట్ హాఫ్ టార్గెట్ తంబోలా మొదలగు రకరకాల పోటీలు కళాశాల ఆవరణంలో నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధాన చేశారు కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులు అధ్యాపకులు హెచ్ఓడీలు ప్రిన్సిపాల్ కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కొండూరు అశోక్ రాజు గ్రామీణ ప్రాంతాల్లో కళాశాలలో ప్రారంభించి 180 షీట్లతో ప్రారంభమైన కళాశాల నేటికీ మొత్తం 8030 మంది విద్యార్థులు విద్యావంతంగా విద్యా సభ్య ంచడానికి ఆయన నిరంతరం కృషి చేశారని దీనితోపాటు నేడు టీచింగ్ నాన్ టీచింగ్ మొత్తం 600 మంది మరియు కుటుంబ సభ్యులు ఉపాధి ఉండడానికి ప్రతి నిత్యం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలియజేస్తూ ఆకలిగా దేవం శ్రీ పద్మావతి సమీక్ష వెంకటేశ్వర స్వామి ఆలయం కు ప్రత్యేకంగా ఆయన పేరుతో పూజలు చేశారు సిస్టెక్ ప్రిన్సిపాల్ జనార్ధన్ రాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యాసంస్థలను దీర్ఘయగా నడుపుతూ గ్రామీణ ప్రాంతాలు విద్య ఉపాధి అవకాశాలను కల్పిస్తూ చైర్మన్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అధ్యాపకులు ప్రిన్సిపాల్ కార్యక్రమానికి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు కాలేజీలో అధ్యాపకులు విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-చిల్లకూరు: రాష్ట్ర స్థాయి త్రోబాల్ అండర్-14సంవత్సరాల విభాగంలో పారిచెర్లవారిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి. మహేంద్ర , ఈ. కీర్తనలు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు బి. సుధాకర్ బుధవారం తెలిపారు. వ్యాయామ ఉపాధ్యయిని బి. కామేశ్వరి మాట్లాడుతూ ఈ నెల 28, 29 మరియు 30 తేదీలలో నంద్యాలలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

పింఛన్ సొమ్ముతో అవ్వ తాతలకు సామాజిక భద్రత

- వైయస్సార్ పింఛన్ కానుక పంపిణీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: ప్రతి నెల ఒకటవ తేదీన అవ్వ తాతలకు పింఛన్ సొమ్ము పంపిణీ చేయడం వల్ల ప్రభుత్వం వారికి సామాజిక భద్రత కల్పిస్తున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంగుర్తుచేశారు.బుధవారంస్థానికబేరిశెట్టికళ్యాణమండపంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పెంచిన పింఛన్ సొమ్ము పంపిణీ కార్యక్రమము పండుగను తలపించేలా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి విజ యలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ పరిశీలకులు దయాసాగర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు బిరేంద్ర వర్మ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాలాజీ రెడ్డి, గ్రామ సర్పంచ్ మంజులరమేష్‌తదితరులుహాజరయ్యారు.ఒక్క సత్యవేడు మండలానికి నెలకు పింఛన్ సొమ్ము రెండు కోట్ల రూపాయల వరకు లబ్ధిదారులకు అందుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు కలిసికట్టుగా సమన్వయంతో పనిచే యాల్సిన అవసరం ఉందన్నారు. దీంతోపాటు ప్రతి ఇంటికి ఆసరా కల్పించాలని ఉద్దేశంతో ప్రభు త్వం రాను న్న కాలంలో ఆసరా బృహత్ కార్యక్రమాన్ని చేపడుతున్న టు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దారు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో బాల గణేష్, ఎస్సై పురుషోత్తం రెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ,ఎంపిటిసిలు శరవణ, బాలయ్య, నాగమ్మ, సర్పంచులు రవి రెడ్డి, గోవింద్ స్వామి, రూబెన్, శేఖర్,పోలమ్మ,వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,వైయస్ఆర్సీపీ నేతలు సన్నాసయ్య,రమణ,శ్రీనివాసులు రెడ్డి, గోవింద్ స్వామి ,రాబర్ట్, రాజశేఖర్ రెడ్డి,పలువురుసచివాలయకన్వీనర్లు,గ్రామవాలంటీర్లు,పంచాయతీసెక్రటరీలు,లబ్ధిదారులుపాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం అని సత్యవేడు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి హేమలత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సత్తి వేడు మండలం దలవాయి అగ్రహారంలో బుధవారం సత్యవేడు మండల టిడిపి అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ సీఎం జగన్ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజల్ని నిలువునా ముంచారని విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కి వెళ్లిం దని ఆరోపించారు. ఏ రోజుకు ఆ రోజు చీకటి జీవోలను తెచ్చి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు సభలకు వస్తున్న జన స్పందనను చూసి జగన్ వెన్నులో వణుకు పుట్టుతోందన్నారు. చంద్రబాబు సభలకు జనాన్ని రాకుండా అడ్డుకునేందుకే బ్రిటిష్ కాలం నాటి పోలీస్ 30 యాక్ట్ చీకటి చట్టాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. జగన్ ఎంత భయపెట్టిన, ఎన్ని కుట్రలు చేసినా 2024 ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. త్వరలో జగన్ పాలన ముగిసిపోయి రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మస్తాన్, టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ నాయుడు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి, పరమశివం, గుర్రపు శెట్టి, తిరుమల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, ఇలంగోవన్ రెడ్డి, సుధాకర్ నాయుడు, దినకరన్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరుని సేవలో గుంటూరు ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, గుంటూరు ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు బుధవారం దర్శించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, గుంటూరు ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వీరికి దక్షిణ గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి ప్రత్యేక రాహుకేతు పూజ, స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు. దర్శన అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద శ్రీకాళ హస్తీశ్వర శేష వస్త్రంతో ఆయనను సత్కరించి స్వామి అమ్మవారి తీర్థప్రసాదాన్ని చిత్రపటాన్ని చైర్మన్ అందజేయగా, వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఓ సతీష్ మాలిక్, ఆలయ టెంపుల్ శ్రీనివాసరాజు, సుదర్శన్ పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఏర్పేడు: మండల కేంద్రంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భవిత కేంద్రంలో ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా భవిత కేంద్రం నిర్వాహకురాలు స్వర్ణలత మాట్లాడుతూ ఫ్రెంచి విద్యావేత్త మరియు బ్రెయిలీ లిపి సృష్టికర్త ప్రపంచంలోనే అందులకు జ్ఞానాన్ని ప్రసాదించిన మహనీయులని బ్రెయిలీని కొనియాడారు కళ్ళులేని అందులకు కంటి చూపు అయ్యారు లూయిస్ తన మూడవ ఏటనే కత్తులతో ఆడుకుంటున్నప్పుడు ప్రమాదవశాత్తు కంటికి గుచ్చుకొని చూపు కోల్పోయాడు కొన్ని సంవత్సరాలు పాఠశాలకు వెళ్లలేకపోయాడు తండ్రి సహాయంతో కళ్ళు కనిపించని వాళ్లకు చదువుకోవడానికి తేలికగా ఉండే చుక్కలతో కలిపి ఒక ప్రత్యేక కనుగొన్నాడు చూసి చదవలేని రాయలేనందుల కోసం లూయిస్ బ్రెయిలీ అనే అంధుడు రూపొందించిన లిపికి (భాషకు) బాగా పేరు రావడంతో సులభంగా అంధులు ఈ భాష నేర్చుకోవడంతో బ్రెయిలీ లిపి అందులకు వరమైందని తెలిపారు అనంతరం భవిత కేంద్రంలోని విద్యార్థులకు బహుమతులు అందించారు మహేశ్వరి అనే అంద విద్యార్థి ఏడవ తరగతి పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి భవిత కేంద్రం పాఠశాల ఉపాధ్యాయురాలు లావణ్య లక్ష్మి ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ సి ఆర్ పి మునీశ్వర్ మురుగేష్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తొట్టంబేడు ఎంఈవో భారతిపై విచారణ



విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల విద్యాశాఖా ధికారిణి భారతిపై పుత్తూరు ఉప విద్యాశాఖాధికారి రఘు రామయ్య బుధవారం విచారణ చేశారు. తొట్టంబేడు మండల వనరుల కేంద్రంలో నిధులు దుర్వినియోగం అయ్యా యని ఆరోపిస్తూ కొందరు విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వారి ఆదేశాల మేరకు ఉప విద్యా శాఖాధికారి రఘురామయ్య ఇక్కడకు వచ్చి రికార్డులు తనిఖీ చేశారు. ఒక ఉపాధ్యాయిని 14రోజులు మెడికల్ లీవు పెట్టగా... దీనిని ఆమె సర్వీసు రిజిస్టరులో నమోదు చేయకుండా అదే పేరు గల మరో ఉపాధ్యాయిని సర్వీసు రిజిస్టరులో నమోదు చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అదేవిధంగా ఒక ఉపాధ్యాయుడు మద్యానికి బానిసై విధులకు హాజరు కాకుండా ఉన్నట్లు డీవైఈవో విచారణలో బయట పడినట్లు సమాచారం. అయినా ఈయనకు వేతనం రాసినట్లు తెలిసింది. మండల విద్యావనరుల కేంద్రంలో పని చేసే ఒక ఉద్యోగికి ఆయన ఖాతాలో వేతనం జమ కావడం లేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందినా... అధికారుల విచార ణలో అది వాస్తవం కాదని తేలినట్లు సమాచారం. ఇలా పలు అంశాలపై ఎంఈవో భారతిపై ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు విచారణ చేశారు. ఈ విషయమై పుత్తూరు ఉప విద్యాశాఖాధికారి రఘురామయ్యను వివరణ కోరగా... సాధారణ తనిఖీలలో భాగంగా తొట్టంబేడు మండల వనరుల కేంద్రానికి వచ్చినట్లు ఆయన చెప్పారు. కొన్ని రికార్డులు పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

ఎం ఎస్ పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - యర్రవారిపాళ్యం: ఎంఎస్పి పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎర్ర వారిపాలెం మండలం ఉదయమాణిక్యం గ్రామం గడ్డం వారి పల్లెలో ఎంఎస్పి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీ మండల అధ్యక్షుడు పల్లిపాక నాగరాజు, చంద్రగిరి నియోజకవర్గ కో ఇన్చార్జ్ సుందు పల్లి రవి మాట్లాడుతూ మహాజన నేత మందకృష్ణ మాదిగ బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం ఎం ఎస్ పి పాటుప డుతుందని.ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కన్వీనర్ బి ఆంజనేయులు, సుధాకర్, నాగార్జున, రమేష్, రెడ్డప్ప, దేవేంద్ర, అనిల్ తదితరులు పాల్గొనడం జరిగినది.

చంద్రగిరిలో పండుగలా పింఛన్ల పంపిణీ

-పెరిగిన పింఛన్ రూ.2750 లు పంపిణీ చేసిన మోహిత్ రెడ్డి

-పింఛన్ల పెంపుదలపై లబ్ధిదారుల హర్షం

- సీఎం జగన్, ఎమ్మెల్యే చెవిరెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర -చంద్రగిరి: రాష్ట్ర ప్రభుత్వం అవ్వా,తాతల సామాజిక పింఛన్లు రూ. 2750 లకు పెంపుపై లబ్ధిదారులు ఆనంద భరితులవుతున్నారు. కొత్త సంవత్సరం జనవరి 1వ తేదీ తెల్లవారు జాము నుంచే పింఛన్ లబ్ధిదారుల ఇళ్ల వద్ద సంతోషం, సందడి నెలకొంది. బుధవారం చంద్రగిరి మండలాల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు, తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పెరిగిన పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ పింఛన్ కానుకను పెంచడం, అర్హతే ప్రామాణికంగా కొన్ని పింఛన్లు కొత్తగా మంజూరు చేయడం పట్ల లబ్ధి దారులతో కలసి సంబరాలు జరిపారు. అనంతరం మోహిత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న పింఛన్లు క్రమంగా పెంపుదల చేస్తూ అవ్వా, తాతలపై తనకున్న ప్రేమను చాటుకున్నట్లు తెలిపారు. దివంగత నేత,

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.200ల పింఛన్ ను రూ.750లకు పెంచారని, తన తండ్రి ఆశయ సాధనకై అధికారంలోకి వచ్చిన జగనన్న 2019 ఎన్నికలకు ఆరు నెలల ముందు అప్పట్లో ప్రభుత్వంఇస్తున్న రూ.1000ఫింఛన్‌నురూ.2,750లకుపెంచుకుంటూవచ్చారనిలబ్ధిదారులకు వివరించారు.

పాలుతో అభిషేకించిన లబ్ధిదారులు:చంద్రగిరిలో పెరిగిన పింఛన్లను తీసుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల చిత్ర పటాలకు పాలుతో అభిషేకించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు హేమేంద్ర కుమార్ రెడ్డి, వైసీపీ నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.